విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

విశాలాంధ్ర-ఏలూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏలూరు జిల్లాకు సంబంధించి సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ.రామన్ ప్రజలకు , రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏలూరు కలక్టరేట్ సమీపంలో రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో అందుబాటులో ఉంటామని గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఏలూరు కలక్టరేట్ సమీపంలో రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో ఉదయం గం.11.30లోపు సాయంత్రం గం.5 తరువాత కృష్ణకాంత్ పాఠక్, ఉదయం గం.11లోపు మరియు సాయంత్రం గం.5 తరువాత ఎస్.ఎ. రామన్ అందు బాటులో ఉండి విజ్ఞప్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు నేరుగా, లేదా ఫోన్ ద్వారా తెలియ చేయగలరని ఆ ప్రకటనలో వారు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు 10-ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ, దెందులూరు,ఏలూరు, ఉంగుటూరు నియోజక వర్గ పరిధిలో కృష్ణకాంత్ పాఠక్ (9154690377) పరిశీలకులుగా వ్యవహరించ నున్నారు. ప్రజలు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను సి - విజిల్ ,హెల్ప్ డెస్క్ ద్వారా కూడా వినియోగించుకోవచ్చునన్నారు. సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు కైకలూరు, చింతలపూడి,పోలవరం, నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎస్ఎ రామన్ (9491041437) వ్యవహరించనున్నట్లు తెలిపారు.

జిల్లాకు విచ్చేసిన ఎన్నికల పరిశీలకులు

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావర ణంలో నిర్వహించుకునేలా పరిశీలనకు ఆరుగురు ఎన్నికల పరిశీలకులు జిల్లాకు విచ్చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిష్పక్షపాతంగా పార్లమెంట్, శాసనసభ ఎన్నికలు నిర్వహించుకునేందుకు భారత ఎన్నికల సంఘం ఇప్పటికే సి-విజిల్, ఫిర్యాదులకు1950, ఎన్.జి.ఎస్ పోర్టల్, ఈ.ఎస్.ఎం.ఎస్, ఇతర ప్లాట్‌ఫారమ్‌లను ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారానికి అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రత్యక్ష పర్యవేక్షణకు జనరల్, పోలీస్, వ్యయ పరిశీలకులను జిల్లాకు నియమించినట్టు తెలిపారు .

ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి

విశాలాంధ్ర -నూజివీడు : ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించా లని జిల్లా ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఎస్.ఏ .రామన్ అన్నారు. నూజివీడు ఆర్డీఓ కార్యాలయంను రామన్ గురువారం సందర్శించి కార్యాలయంలో సి-విజిల్, ఎం సి. సి., వ్యయ పరిశీలకులు, తదితర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్. ఏ . రామన్ కు పూలమొక్కను అందించి ఆర్డీఓ భవాని శంకరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు జారీ చేసిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు వాటిపై అవగాహన కలిగించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ప్రజలను ఎటువంటి ప్రలోభాలకు లోనుచేయకుండా, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలకు సంబంధించి ఖర్చులను సంబంధిత అభ్యర్థి ఎన్నికల ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి సి.విజిల్, తదితర వాటి ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ తేజోమణి , ప్రభృతులు పాల్గొన్నారు.

దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 29 నామినేషన్ల దాఖలు

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు అసెంబ్లీ నెం 64 నియోజకవర్గానికి నామినేషన్ల ముగింపు నాటికి 18 మంది అభ్యర్థులు 29 నామినేషన్లను దాఖలు చేసినట్లు దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. నామినేషన్ వేసిన వారిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆలపాటి నరసింహ మూర్తి, వై .యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున అబ్బయ్యచౌదరి కొఠారు, రామచంద్రరావు కొఠారు, తెలుగు దేశం పార్టీ తరపున చింతమనేని సాయి నవ్యశ్రీ, చింతమనేని ప్రభాకర్, బహుజన సమాజ్ పార్టీ తరపున నేతల రమేష్ బాబు, పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా తరపున ఆముదాలపల్లి ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులుగా నూతి రవీంద్ర, నూతి నాగరాజు, పచ్చిగోళ్ళ జాన్ ధర్మరాజు, చెరుకూరి శ్రీరామ్ కుమార్, మల్లిపూడి అశోక్ కుమార్ చౌదరి, పల్లి రమేష్, అలాగ రవి కుమార్, పెరిసెట్టి శివ నాగ రామ ప్రసాద్, కొనకళ్ళ శ్రీనివాసరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున అలపాటి రేవతి వేంకట చౌదరి, జాతీయ జనసేన పార్టీ తరపున చిలుకూరి ప్రభాకరరావు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

ఏలూరు జిల్లా పశు సంవర్ధక శాఖకు 3వ ర్యాంకు

విశాలాంధ్ర-ఏలూరు: పశు సంవర్ధక శాఖ వార్షిక సమీక్షా సమావేశం 2023 - 2024 సంవత్సరం నాటికి ఉత్తమ పని పురోగతి సాధించి టాప్ 5 ర్యాంకులు ప్రకటించబడ్డాయి. వీటిలో రాష్ట్రంలో ఏలూరు జిల్లాకు 3వ ర్యాంకు లభించింది. గురు వారం విజయవాడలో జరిగిన సమావేశంలో ఏలూరు జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి .నెహ్రూ బాబు కు రాష్ట్ర అవార్డును రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర అందజేసారు. ఈ సందర్భంగా ఏలూరు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి. నెహ్రూ బాబు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ సిబ్బంది చేసిన కృషితోనే ఇది సాధ్యం అయ్యిందని తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహం పేరుతో రూ.250 కోట్లు అవినీతి

విశాలాంధ్ర-మండవల్లి: దేశంలో అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వాలు ప్రసాదించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహం పేరుతో రూ. 250 కోట్లు నొక్కేసారని డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆరోపించారు. విగ్రహానికి అయిన ఖర్చు రూ.146 కోట్లే అని మిగతా డబ్బంతా అంబే ద్కర్ విగ్రహం పేరు చెప్పి వైసిపి నొక్కేసిం దని కామినేని శ్రీనివాస్ విమర్శించారు. మండవల్లి ఎన్ డి ఏ పార్టీ కార్యాలయంలో సజ్జ బాబి, అమలాపురం ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో కామినేని శ్రీనివాస్ సమక్షంలో పాస్టర్ కోటిపల్లి మోషయ్య తోపాటు 20 మంది టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాస్టర్ మోషయ్య పార్టీలోకి రావడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. గన్నవరంలో గుడివాడ ప్రసాద్ ఆధ్వర్యంలో, కామినేని సమక్షంలో వైసీపీ నుంచి బిజెపి,టిడిపి, జనసేన లోకి వంద మంది ఎన్డీఏ కుటుంబంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆమేరకు ఆస్పత్రి సేవల జిల్లా ఇన్‌చార్జి సమ న్వయకర్త డాక్టర్ జి.సూర్యనారాయణకు యూని యన్ నాయకులు గురువారం వినతిపత్రం అంద జేశారు. ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రులనుండి సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బందికి వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని, పి.ఎఫ్. , ఈ.ఎస్.ఐ. సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కూడా ఆప్ కాస్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆస్పత్రులలో వివిధ నూతన విభాగాలు ఏర్పాటు చేయడంతో పెరిగిన పనిభారానికి తగినట్లుగా కొత్త సిబ్బందిని నియమించాలని, సిబ్బందికి ప్రభుత్వ సెలవులను వర్తింప చేయాలని , ఆ వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కారం చేయడా నికి కంట్రాక్టింగ్ ఏజన్సీతో మాట్లాడ తామని, సమస్యల పరిష్కారం దిశగా తమవంతు ప్రయత్నం చేస్తామని చెప్పారు. మిగిలిన అంశాలను పైఅధికారుల దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆస్పత్రి ఆవరణలో జరిగిన సిబ్బంది సమావేశంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పని పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, వేతనాలు చాలా తక్కువగా ఇస్తున్నారని, అవికూడా సకా లంలో ఇవ్వడంలేదని, సెలవులు కూడా లేకుండా నిరంతరం పనిచేయి స్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో యూనియన్ తరపున పోరాడతామని స్పష్టం చేశారు. ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇతర శాఖలలో ఇవే పనులు చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని, వైద్య ఆరోగ్య శాఖలో మాత్రం సగటు వేతనం అతి కనిష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రులలో చిరకాలంగా పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందిని “ఆప్ కాస్” లో చేరిస్తే వారి పరిస్థితి కొంత మేరకైనా బాగుపడుతుందని అన్నారు. మెడికల్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఆస్పత్రుల నుండి రమణమ్మ, కుమారి, వెంకటలక్ష్మీ, సత్తిబాబు, సురేష్, నాగేంద్ర, రామకృష్ణ, రాణి, కుమార్, స్వర్ణ, నీలిమ, నాగరాజు, రవిప్రసాద్, వీరాస్వామి , సుబ్రహ్మణ్యం , తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-నూజివీడు టౌన్ : ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఎస్. ఏ .రామన్ అన్నారు. నూజివీడు ఆర్డీఓ కార్యాలయంను రామన్ గురువారం సందర్శించి కార్యాలయంలో సి-విజిల్, ఎంసి.సి., వ్యయ పరిశీలకులు, తదితర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్. ఏ . రామన్ కు పూలమొక్కను అందించి ఆర్డీఓ భవాని శంకరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు జారీ చేసిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు వాటిపై అవగాహన కలిగించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ప్రజలను ఎటువంటి ప్రలోభాలకు లోనుచేయకుండా, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించు కునేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలకు సంబంధించి ఖర్చులను సంబంధిత అభ్యర్థి ఎన్నికల ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి సి.విజిల్, తదితర వాటి ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ తేజోమణి ప్రభృతులు పాల్గొన్నారు.

వైసీపీని ఓడిద్దాం

విశాలాంధ్ర-తణుకు: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచి, వైసిపిని ఇంటికి పంపించాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. పట్టణంలోని పైడిపర్రు ప్రాంతంలో 32 33 వార్డులలో గురువారం ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి తరపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఐదేళ్లపాటు ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వర రావు సొంత సంపాదన, ఆధిపత్యం కోసమే పాకులాడారని విమర్శిం చారు. పట్టణ ప్రజల అవసరాలు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కనీసం డ్రైనేజీ వ్యవస్థ సమస్యను కూడా పరిష్కరించలేని మంత్రి కారుమూరి అని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు రూ. 500 ఉండే ఇంటి పన్ను ఇప్పుడు రూ.1500 కి చేరిందని గుర్తు చేశారు. పేద ప్రజలపై ధరల భారాన్ని వేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి శివ ,సిరిమల్లె సాంబశివరావు, పితాని గణేష్, జైనుల బ్రహ్మారావు, కొమిరెడ్డి శ్రీనివాస్, సి హెచ్ ప్రసాద్,బిజెపి నాయకురాలు బొద్దాల రాజి , మరిశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

సమాజ భాగస్వామ్యంతో మలేరియా నివారణ

విశాలాంధ్ర-చింతలపూడి : సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో మలేరియా వ్యాధిని నివారించగలమని చింతలపూడి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె అనిల్ కుమార్ అన్నారు. కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ మలేరియా దినోత్సవం ప్రదర్శనను చింతలపూడి లో పట్టణ ఆరోగ్య కేంద్రం రాఘవాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ప్రజల్లో మలేరియా వ్యాధి పట్ల అవగాహన పెంపొందించి డెంగీ మరణాలు సంభవించ కుండా చర్యలు చేపట్టాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందితో అన్నారు. వృధా నీటి నిర్మూలనే దోమల నివారణకు మార్గం - ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నిర్మూలన సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి యన్ ఏ ప్రసాద్ హెచ్ వి పరిమళ కుమారి, యంపిహెచ్ ఏ మేల్ సయ్యద్ జఫ్రుల్లా, యం.బాల రాజు , కె శ్రీనివాసరావు, ఏయన్ యం బి విజయ నిర్మల , యంయల్ హెచ్ పి దిలీప్ ఆశావర్కర్లు శ్యామల పాల్గొన్నారు.

డాక్టర్ కామినేనికి మద్దతుగా నిలవాలి

విశాలాంధ్ర -ముదినేపల్లి : టిడిపి , జనసేన , బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను గెలిపించాలంటూ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని కామినేని తనయుడు వేణుగోపాల్ కోరారు. మండలంలోని గురజ గ్రామలో మాజీసర్పంచ్ కామినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మూడు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి బిజెపి అభ్యర్థిని గెలిపించెందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో .నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్ , నాయకులు వీరిశెట్టి కొండలరావు, చెడిగ అప్పలరావు, అడుసుమిల్లి రామకృష్ణ, పి. రమేష్, కె. క్రాంతి, టి.నాగరాజు, మురళీకృష్ణ , యు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మేడే ఘనంగా నిర్వహించాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -తణుకు: ప్రపంచ కార్మికులంతా పండుగలా జరుపుకునే కార్మికుల పర్వదినం మేడే ఘనంగా నిర్వహించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అక్కమాంబ టెక్స్ టైల్స్ ఉపాధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. గురువారం అక్కమాంబ టెక్స్ టైల్స్ కార్మిక సంఘ కార్యాలయంలో జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి భీమారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కట్టు బానిసత్వం, వెట్టి చాకిరీ విముక్తికి,శ్రమకు తగిన వేతనం, నిర్ణీత పనిగంటలు వంటి న్యాయమైన హక్కుల సాధనకు ఉద్యమించిన రోజే మేడే అన్నారు.మేడే కార్మిక ఐక్యత, సంఘటిత పోరాటాలు, మేడే ప్రాముఖ్యత వివరిస్తూ మేడే ఘనంగా జరుపుకోవాలని భీమారావు కోరారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ అక్కమాంబ టెక్స్ టైల్స్ కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్, కోశాధికారి ఎ.గోపాలకృష్ణ,ఉపాధ్యక్షులు దేవ పెద్దిరాజు, అనంత విక్రమ్,జి.కనకారావు,పుచ్చకాయల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమితో నిశ్శబ్ద విప్లవం

విశాలాంధ్ర -భీమవరం: ఇండియా కూటమితో దేశంలో నిశ్శబ్ద విప్లవం రాబోతున్నదని, రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా జరిపిన భారత్ జోడో యాత్రతో ఎన్డీఏకు ముచ్చెమటలు పడుతున్నాయని మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు అన్నారు. నర్సాపురం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బి.ఆర్.కె.నాయుడు గురువారం కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికలతో కాంగ్రెసు దేశాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లిందని, నేటి సాంకేతిక అభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్ అన్నారు. నేడు లౌకిక వ్యవస్థకు ప్రమాదం ఏర్పడిం దని మనం చూస్తూ ఊరుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనన్నారు. తాను ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెసులోనే ఉంటానని కాంగ్రెసు కు పూర్వ వైభవం తీసుకుని వస్తామన్నారు. నర్సాపురం కాంగ్రెసు ఎంపి అభ్యర్థి నాయుడు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, జిల్లాలోని వనరులతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. అభివృద్ధిలో జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుతానన్నారు. బాపిరాజు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆయన సహాయ సహకారాలతో ముందుకు వెళ్తామని బాపిరాజు సేవలు ఉపయోగించుకుంటామన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నియంతృత్వ పాలన సాగుతుందన్నారు. జగన్‌కు చరమగీతం పాడాలని, ఇండియా కూటమి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మెంటే బలరాం మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలో దుర్మార్గపాలన సాగుతోందన్నారు. తొలుత కాంగ్రెసు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్మ సతీమణి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర -భీమవరం: మోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగమిస్తుంది.. మరోసారి ఆయన ప్రధానమంత్రి అవ్వాలంటే ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని, నరసాపురం పార్లమెంట్ బిజెపి అబ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మను గెలిపించాలని ఆయన సతీమణి భూపతిరాజు వెంకటేశ్వరి దేవి ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలోని 26వ వార్డు, గొల్లలకోదేరు పంచాయతీ పరిధిలోని టౌన్ షిప్ సంజన టవర్స్ తదితర ప్రాంతాల్లో ఆమె గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మేనిఫెస్టో ను ఇంటింటికి అందజేసి మహిళలను, పెద్దలను కలుస్తూ ఎన్ డి ఏ కూటమికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పాలన వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొంటూ పార్లమెంటు కు శ్రీనివాస్ వర్మకు కమలం గుర్తుపైనే ఓటు వేయాలని, అలాగే భీమవరంలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన పులపర్తి రామాంజనేయులుకు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు శీలం లక్ష్మి పార్వతి, ముదునూరి నాగమణి, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

పార్లమెంట్‌కు 8 నామినేషన్లు దాఖలు

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో నామినేషన్లకు చివరి రోజైన గురువారం ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 8 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా కావూరి లావణ్య 2 సెట్లు, పర్వతనేని చైతన్య కుమారి 1 సెట్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ 1 సెట్, వై.ఎస్.ఆర్.సి పి పార్టీ అభ్యర్థులుగా కారుమూరి సునీల్ కుమార్ 2 సెట్లు, వల్లూరు కీర్తి 1 సెట్, భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అభ్యర్థిగా కొండ్రు రాజేశ్వరరావు 1 సెట్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కండపల్లి జీవ దేవా దయాకర్ 1 సెట్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోడే అజయ్ బాబు 1 సెట్ నామినేషన్లు దాఖలు చేశారని కలెక్టర్ చెప్పారు.

మీతోనే ఉంటాను... మరోమారు ఆదరించండి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : మీతోనే ఉన్నానని, మీ వెంటే ఉంటున్నానని, ప్రజలంతా ఆదరించి మరోసారి గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ, విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. భీమవరం ఒకటో వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గాన్ని మెట్రో సిటి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి వార్డులోను సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరెన్నో అభి వృద్ధి పనులు చేశామని అన్నారు. తాను చేసిన అభివృద్ధి ల్యాండ్ మార్కుగా కనిపిస్తున్నాయని, నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతిపక్షాలకు బురద జల్లడం తప్ప వాళ్ళు చేసిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో 24 గంటలపాటు త్రాగునీరు పట్టణ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అమృత పథకం మూడో విడతలో రూ.48 కోట్ల నిధులను మంజూరు చేయించి పక్కా ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్, గ్రంధి రవితేజ, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధిని సాధిద్దాం

విశాలాంధ్ర - కలిదిండి : అందరి సహకారంతో కైకలూరు నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. గురువారం కలి దిండి మండలం మట్టగుంట గ్రామ వైఎస్సార్సీపీ ఒడుగు గణపతి, పంచాయతీ వైఎస్సార్సీపీ వార్డు మెంబర్లు తిరుమణి ఏడుకొండలు, పెద్ద సింగు, చంద్రరావు, కొల్లాటి గోకర్ణస, బలగం శ్రీను, తిరుమణి వెంకటనారాయణ, కొండంగి గ్రామం నుండి తిరుమల శెట్టి కమల్ దాస్, తిరుమల శెట్టి, నరసింహస్వామి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాస్, కమ్మిలి విఠల్‌రావు, టిడిపి మండల అధ్యక్షులు పోకల. జోగి రాజు కైకలూరు మాజీ జెడ్పిటిసి బోమ్మనబోయిన. విజయలక్ష్మి, అంద్రాజు. శ్రీను సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ నామినేషన్

విశాలాంధ్ర- నూజివీడు : సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి నూజివీడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరీదు కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఎటువంటి హడావిడి లేకుండా నామి నేషన్ వేసిన మరీదు కృష్ణ గురువారం కార్యకర్తల తో ఊరేగింపుగా వెళ్లి మరో దఫా నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మరీదు కృష్ణ నామినేషన్ సందర్భంగా నూజివీడు పట్టణంలో వామపక్ష,కాంగ్రెస్ శ్రేణులు ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన చిన్న గాంధీ బొమ్మ, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ల మీదగా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి మరీదు కృష్ణ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ భవాని శంకరి కి తన నామినేషన్ పత్రాలను అందించారు. .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, నూజివీడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీడీ రవికుమార్, సిపిఎం నాయకులు జి.రాజు, హనుమాన్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు గోళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మలేరియా, డెంగీ బారిన పడవద్దు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీహెచ్ సి డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని పరి శు భ్రంగా ఉంచుకోవాలని ఇంటి ప్రక్కల నీరు నిలువ లేకుండా చూసుకుంటే దోమ కాటుకి గురికాకుండా ఉంటారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా ,వ్యాధులపై ఆరోగ్య కార్యకర్తలు ,మిడ్ డ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు దోమ కాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మీ పరిధిలో ఉన్న ప్రజలకు తెలియపరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.కిరణ్మయి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె. విల్సన్ బాబు, హెచ్ వి. పద్మజ, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పులపర్తికి మద్దతు-ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర- భీమవరం: రానున్న ఎన్నికల్లో కూటమి విజయం తథ్య మని, విజయం సాధించిన వెంటనే పెన్షనర్ల సమస్యను పరిష్క రించి వారికి న్యాయం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, భీమవరం అసెంబ్లీ జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఉమ్మడి పార్టీ శిబిరంలో ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి, ఆంధ్రప్రదేశ్ పునః నిర్మాణ పెన్షనర్స్ సంక్షేమ సంఘ సభ్యులు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబును కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీకు మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి, ఆంధ్రప్రదేశ్ పునః నిర్మాణ పెన్షనర్స్ సంక్షేమ సంఘ అధ్యక్షులు పి.గురవయ్య, జి.పూర్ణచంద్రరావు, మాజీ కార్యదర్శి చౌదరి తెలిపారు. జగన్ పాలనలో పెన్షన్లకు తీవ్ర అన్యాయం జరిగిందని, పెన్షనర్స్ కు ప్రభుత్వ తగిన గుర్తింపు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు పి.నాగ రాజు, ఆచంట రామరాయుడు, డి.క్రిస్టోఫర్, ఆర్.రామ్మూర్తి నాయుడు, వి.కృష్ణమ నాయుడు, పి.పిచ్చయ్య, సీహెచ్ సుభాష్ చంద్రబోస్, సిహెచ్ శ్రీనివాస్ రావు, టీ.వెంకట నరసయ్య, వై.దానయ్య, పి.పద్మనాభం, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికానుక అందజేత

విశాలాంధ్ర-లింగపాలెం : ధర్మాజీ గూడెంకు చెందిన సహకార సంఘం చైర్ పర్సన్ ఉప్పలపాటి వరప్రసాద్, భవాని దంపతులు గ్రామంలోనే పేద కుటుంబాలలో వివాహం చేసుకుంటున్న వధువుకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇదే గ్రామంలోని కే. అనితకు గురువారం సాయం అందిం చారు. గత కొన్నేళ్లగా గ్రామంలోని 127 మంది వధువులకు ఇప్పటివరకు ఈదంపతులు రూ. 6.30 లక్షలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ దంపతుల దాతృత్వాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

ప్రతిపక్ష నాయకుడి మాటలు విని కార్యకర్తలు మోసపోవద్దు

విశాలాంధ్ర - కైకలూరు : ధైర్యాన్ని కోల్పోవద్దు, ప్రలోభాలకు లొంగవద్దు, మీకు అండగ ఉంటూ నేను అందు బాటులో ఉంటానని, కైకలూరులో మన ప్రతిపక్ష నాయకుడు ఎప్పుడు ఎక్కడ ఉంటాడో తెలియదని, అటువంటి మోసగాడి మాటలు విని మోసపోవద్దని శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ అన్నారు.కైకలూరు లోని సీతారామ ఫంక్షన్ హాల్లో జరిగిన కైకలూరు మండల స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా కైకలూరు శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, నాయకులు బివి రావు నాయకులతో కలసి పాల్గొన్నారు. మండల ఎంపీపీ అడవి వెంకట కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పాలన అందిస్తున్నారని, కానీ జగన్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మాయ మాటలు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-ఏలూరు: బాలాజీ నగర్ శ్రీచైతన్య స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో టౌన్ ఫస్ట్ పి.తేజశ్రీ(595/600) సెకండ్ ఎన్ .దీపక్ (586/600) థర్డ్ ఎం.సురేంద్ర హాల్ టికెట్ నెంబర్ 2411101126 (583/600) సాధించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ గారి ఆధ్వర్యంలో ఒక సన్మాన సభను ఏర్పాటు చేసి, ఇంతటి ఘన విజయం మా బ్రాంచి నుంచి సాధించినందుకు మాకు చాలా గర్వంగా ఉందని, ఈ విజయం సాధించినందుకు ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఎ.జి. ఎం.పార్థసారథి, ఆర్.ఐ ఉదయ భాస్కర్, ప్రిన్సిపల్ మంత్రి సత్యనారాయణ, డీన్ సుధాకర్ విద్యార్థులను ప్రశంసించారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ కష్టానికి తగిన ఫలితం వస్తుంది అని అనటానికి ఇది ఒక నిదర్శనం అంటూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రముఖ వ్యాపారవేత్త మాటూరి సుధీర్ కుమారుడు మాటూరి కార్తికేయ పంచాక్షరి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 588 మార్కులు సాధించినందుకు గురువారం పట్టణంలో వినాయకుని ఆలయం వద్ద మానవతా శాఖ ఆధ్వర్యంలో పాదచారులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ తన కుమారుడు పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించినందుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా శాఖా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మలేరియా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మలేరియా జ్వరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని బయ్యానగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సత్య నారాయణ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని రామానుజపురం గ్రామంలో బయ్యానగూడెం గ్రామా లలో ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ ఎం. గీతారాణి మాట్లాడుతూ ప్రజల్లో మలేరియా వ్యాధి సంక్రమణ విధానం, నివారణ చర్యల గురించి అవగాహన పెంపొందించుకుని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తద్వారా మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని, దాంట్లో భాగంగా దోమలు పెరిగి వృద్ధి చెందే అవకాశం ఉన్నవాటిని తొలగించు కోవాలని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి యల్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మలేరియా నిర్మూలనలో ఇంటి పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

టెన్త్‌లో అత్యుత్తమ ఉత్తీర్ణత ప్రదర్శించిన ప్రత్యేక అవసరతల పిల్లలు

విశాలాంధ్ర - పెంటపాడు : ఇటీవల విడుదల చేసిన టెన్త్ ఫలితాలలో పోస్ట్ బేసిక్ పాఠశాల, పెంటపాడు నుంచి అత్యధికంగా 15 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరుకాగా,వారిలో మేధో వైకల్యం గల 13 మంది పిల్లలు మొదటి ప్రయత్నంలోనే అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులై తమ సత్తా చాటారు. ఒకే పాఠశాల నుంచి పిహెచ్ విభాగంలో అత్యధిక ఉత్తీర్ణతాశాతం నమోదు చేసి రాష్ట్రస్థాయిలో రికార్డు నెలకొల్పారు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించినందుకు గాను మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, టీవీ.రామకృష్ణ ,పేరెంట్ కమిటీ చైర్మన్ సుగుణ దివ్యాంగులైన పిల్లలకు, వారికి స్క్రైబ్ రూపంలో సహాయం అందించిన తొమ్మిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రాజేష్ మాట్లాడుతూ ఇదంతా కేవలం పాఠశాల ప్రత్యేక విద్య ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సాయి స్వరూప కృషి వల్లనే సాధ్యమైందన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: యువతి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ డి.దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన యువతి ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటుంది. ఆమె ఎప్పటి మాదిరిగానే ఈ నెల 22వ తేదీన రాత్రి భోజనాల అనంతరం పడుకుని ఉదయం సుమారు 5 గంటల సమయం నుంచి కనిపించడం లేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్ళ వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మనస్వినిని సత్కరించిన పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు :పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన మనస్వినిని నూజివీడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు పార్థసారథి అభినందించారు. గురు వారం మనస్విని ఇంటికి వెళ్లిన పార్థ సారథి విద్యార్థిని మనస్విని ఆమె తల్లిదండ్రులను శాలువాతో సత్కరిం చారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన మనస్విని నూజివీడు ఖ్యాతిని పెంపొందించారన్నారు. ఇటువంటి విజయాల వెనక ఎంతో కృషి ఉంటుందని భవిష్యత్తులో ఉన్నత చదువులు కోసం తన వంతుగా సాయం అందించడానికి తాను సిద్ధంగా ఉంటానని సారధి పేర్కొన్నారు.

టీడీపీలో చేరిన దివ్యాంగులు

విశాలాంధ్ర-భీమవరం: పట్టణానికి చెందిన పలువురు దివ్యాంగులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి టిడిపి కండువాలువేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దిడ్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు మరియమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, నాయకులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మైలబత్తుల ఐజాక్ బాబు, గంట త్రిమూర్తులు చెల్లబోయిన గోవింద్, పడమట సోమేశ్వరరావు, లంకి చిన్ని, మద్దుల రాము ,దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధర్ తిలక్, యలమంచిలి శ్రీనివాస్, పాల రామకృష్ణ, పడమట నరసింహమూర్తి ,బండ్రెడ్డి వెంకన్న, నక్క బాపన్న, ఐఏఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రతినిధిగా గెలిపించండి

-పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తా

- పోడు భూములకు హక్కులు కల్పిస్తా

- స్వతంత్ర అభ్యర్థి మొడియం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: పోలవరం శాసనసభ నియోజకవర్గానికి తనను ప్రతినిధిగా గెలిపించి శాసనసభలో గిరిజనుల సమస్యలపై తన వాణి వినిపించే విధంగా విజయం చేకూర్చి ఆశీర్వదించాలని స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్యచంద్రరావు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గిరిజనుల సమస్యలు ప్రత్యక్షంగా చూసి ఆవేదన చెంది పరిష్కారం కోసం గిరిజన ప్రతినిధిగా సమస్యలను పరిష్కరించాలని సంకల్పించానన్నారు. పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం మెట్టగూడెం గ్రామానికి చెందిన తాను రైతు కుటుంబంలో పుట్టి (ఎం ఎస్ సి) చదివి ప్రస్తుతం ఏలూరు జిల్లా ఎస్.టి సెల్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నానని తెలిపారు. తెదేపా తరఫున టికెట్టు ఆశించినప్పటికీ ఎన్.డి.ఎ కూటమిలో పొత్తులో భాగంగా జనసేన పార్టీకి సీటు కేటాయించారని తెలిపారు. మొడియం సూర్యచంద్రరావు కుటుంబం కీ.శే. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి తన తాత మొడియం లక్ష్మణరావు 1983లో పోలవరం నియోజకవర్గంలో మొట్ట మొదటి శాసనసభ్యునిగా పనిచేశారని పేర్కొన్నారు. తన తండ్రి మొడియం వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరం నుండి 2006వ సంవత్సరం వరకు రెండు పర్యాయాలు రాష్ట్ర ఎస్.టి సెల్ కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో ఉన్న 7 మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలకు అత్యవసర పరిస్థితులలో 108 వెళ్లడానికి కూడా రహదారులు లేక గిరిజన ప్రాంత ప్రజలు అనారోగ్య స్థితిలో ఉన్న ప్రజలను డోలి కట్టి భుజాలపై మోసుకుంటూ ఆసుపత్రులకు తీసుకువెళ్లే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి గ్రామాలకు రహదారులు నిర్మించడానికి కృషి చేస్తానని గిరిజనులకు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రజలతో కలిసి వారి కష్టాలను తెలుసుకొని ముందుకు సాగుతానని నియోజకవర్గ ప్రజలంతా తనకు ఓట్లు వేసి గెలిపించాలని సూర్యచంద్రరావు కోరారు.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా పిహెచ్ సి గణపవరం మండలం పిహెచ్ సి ఆరోగ్య ఉపకేంద్రం కాశిపాడు వారి ఆధ్వర్యంలో మలేరియా నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఎం.పి జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేద్దాం" అనే ఈ సంవత్సర నినాదాన్ని తెలియజేశారు. ఆరోగ్య సహాయకులు నామాల రాజు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమ కాటు వలన వచ్చే మలేరియా వ్యాధిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ సభ్యులు ఎం. శ్రీనివాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఐక్యూ ఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ పై ఈనెల 26, 27 తేదీల్లో రెండు రోజులు పాటు జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి గురువారం తెలిపారు. ఈ సదస్సుకు ఆఫీసర్ ఆఫ్ స్పెషల్ డిప్యూటీ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ (ఏపీ) కామవరపుకోట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొగంటి విజయ్ బాబు, తమిళనాడు రాష్ట్రంలో ఉన్న మదర్‌థెరిస్సా ఉమెన్స్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫె సర్ డాక్టర్ రాజ్యలక్ష్మి ,డాక్టర్ ఐ. భాస్కర్ రాజు తదితరులు హాజరు అవుతారని ఈ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు.

అభిమానుల సందడి మధ్య కొట్టు నామినేషన్

విశాలాంధ్ర - పెంటపాడు : సంక్షేమం నిలబడాలంటే జగనన్న ఆశయాలకు అను గుణంగా మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రజలకు విన్నవించుకున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థిగా బుధవారం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆయన ఇంటి వద్ద నుండి అభిమానుల కేరింతలు, ప్రజల సందడిల మధ్య భారీ ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం వరకు చేరుకుని నామినేషన్ పత్రాలను ఆర్డిఓ కే. చెన్నయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొట్టు విలేకరులతో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో జగనన్న నేతృత్వంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న, సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే చేరాలన్నా జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని అన్నారు. ఆయన వెంట నరసాపురం పార్లమెంట్ వైకాపా అభ్యర్థి గూడూరి ఉమాబాల, అప్పడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురామనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఈలు నాని, ఏఎంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, కైగాల శ్రీనివాస్, గుండుమోగుల నాగు, ముత్యాల ఆంజనేయులు, దాసరి హైమావతి, గుండుమోగుల సాంబయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అరాచక పాలనకు చమర గీతం పాడాలి

విశాలాంధ్ర-పాలకోడేరు : ఉండి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు గురువారం పాలకోడేరు మండలం గరగపర్రు, గొల్లలకోడేరు, మైప, మొగల్లు గ్రామాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గడచిన ఈ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన సాగిందని, సైకోలా ప్రవర్తించి రాష్ట్ర అభివృద్ధి జరగకుండా అడ్డు పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తాను వైకాపా ఎంపీగా ఉండి రాష్ట్రంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించినందుకే తనను నాలుగు సంవత్సరాలు రాష్ట్రానికి రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు తో పాటు ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి జనసేన పరిశీలకులు జుత్తిగ నాగరాజు, తెలుగుదేశం,జనసేన ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజమండ్రి అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : గత లోక్‌సభ ఎన్నికలలో రాజమండ్రి ఎంపీగా టీడీపీ అభ్యర్థే గనుక గెలిస్తే మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరయ్యేది కాదని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలోని 13వ వార్డు రామాలయం వీధిలో నిర్వహించిన 'శెట్టిబలిజ గౌడ సంఘీయుల ఆత్మీయ కలయిక' సమావేశం రాష్ట్ర శెట్టిబలిజ గౌడ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీనివాస్ అధ్యక్షతన భారీ ఎత్తున జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భరత్ కు మహిళలు మంగళ హారతులు పట్టారు. నుదుటన విజయ తిలకం దిద్ది నిండు మనసుతో ఆశీర్వదించారు. పూలజల్లు కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. గజ మాలతో భరత్, పాలికను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ వార్డు పర్యటనలకు వెళుతున్నప్పుడు ప్రజలు చూపించే ఆదరణ ఎన్ని కోట్లు ఇచ్చినా కొనలేమన్నారు. రాజమండ్రిని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు రెండు మూడు సాఫ్ట్ వేర్ కంపెనీలను కూడా ఇక్కడకు వచ్చేలా చేసి నగరంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చేస్తానని ఎంపీ భరత్ చెప్పారు. ఈ సమావేశంలో మార్గాని సురేష్, రామకృష్ణ, రమణ, బాబూరావు, హరి, ముకుందరావు, రమణమ్మ, జీ దుర్గారావు, శ్రీను తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : బస్సు చక్రం ప్రగతికి చిహ్నం అనే నానుడిని నిజం చేస్తూ పలువురు ఆర్టీసీ ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రాజమండ్రి డిపో డిఎం షేక్ షాబానం అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నందు గురువారం జరిగిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో డిఎం మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపోలో ఉద్యోగులుగా సేవలందిస్తు, పలువురు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికై అందిరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. డ్రైవర్ విభాగంలో ఎస్.ఎస్.రావు, డి.జి.బాబు, జే.వై.కొండలు ముగ్గురు డీజిల్ అదా చేసి(కిలో మీటర్ పర్ లీటరు) విభాగంలో ఉత్తమ ఉద్యోగులుగా నిలవగా,కండక్టర్లు విభాగంలో ఎస్.ఎస్.వాసు, ఎం.ఎం.రావు, జి. ఎల్.కుమారి, పి.ఎస్.లక్ష్మి, పీ.ఎస్. కృష్ణ అనే నలుగురు ఆదర్శ కండక్టర్లు ఎర్నింగ్ పర్ కిలోమీటరు రంగంలో ఆదర్శ కండక్టర్లుగా ఎన్నికయ్యారన్నారు.గ్యారేజీ సిబ్బంది బి.ఎస్.రావు,టీ. ఎస్.పి.రావు ఉత్తమ గ్యారేజీ సిబ్బంది గా ఎన్నికయ్యారన్నారు.అనంతరం ఆదర్శ ఉద్యోగుల ప్రశంసా పత్రాలతో పాటు నగదు, బహుమతులను డిపో డిఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.అజయ్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. ఈశ్వరరావు, బస్ స్టేషన్ మానేజర్ డి.త్రిమూర్తులు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు ఆఫీసు సిబ్బంది,వివిధ శాఖల అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం ఉధృతం చేసింది. గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు, రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరిలకు మద్దతుగా దేవరపల్లిలో పార్టీ కార్యాలయం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ, యాగంటి వెంకటేశ్వరరావు, యాగంటి శ్రీనివాస్, గద్దె సుబ్రహ్మణ్యం, ఉప్పులూరి రాంబాబు, కాట్రు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : జగన్ ప్రభుత్వ విధానాలు నచ్చే టీడీపీ, జనసేన పార్టీ ల నుండి వైసిపిలో చేరికలు జరుగు తున్నాయని కొవ్వూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు పేర్కొన్నారు. గురువారం తాళ్లపూడి మండలం లోని తాడిపూడి, పోచవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తూర్పు వైపు సెంటిమెంట్ గా భావించి తాళ్ళపూడి మండలంలోని తాడిపూడి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం లోనే కొన్నేళ్లుగా టిడిపిలో కొనసాగుతున్న సీనియర్ టీడీపీ నాయకులు నామ శ్రీరాములు కుమారుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నామా సురేంద్ర, మరియు అతని అనుయాయులు తాళ్ళపూడి మండల టీడీపీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు అక్క బత్తుల కరుణాకర్, కొడమంచిలి వేణు, కొంతమంది కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణ, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో వైకాపా పార్టీ కండువా కప్పుకున్నారు.

నర్సరీ రైతులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నర్సరీ రైతులకు తాము అండగా ఉంటామని మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ హామీ ఇచ్చారు. గురువారం కడియం నర్సరీ రైతులు నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పల్ల వెంకన్న,పుల్లా ఆంజనేయులు, సత్యదేవ, యర్రపెద్ద గారి బాబ్జీ మరియు పుల్లా చంటియ్య,పల్ల వెంకన్న,పల్ల సత్తిబాబు,పుల్లా ఆంజనేయులు,పుల్లా వీర వెంకట్రావు, తదితర నర్సరీలను సందర్శించి, నర్సరీల నిర్వాహకులు,రైతులను కలుసుకుని వారి సాదక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. కడియం నర్సరీలు మన రాష్ట్రానికి హరిత నిధని అన్నారు. ఉద్యాన నైపుణ్యానికి పర్యాయపదంగా ఈ ప్రాంతం పేరొందిందన్నారు. వైవిధ్యభరితమైన వృక్షజాలంతో, శక్తివంతమైన పువ్వుల నుంచి పచ్చని పండ్ల మొక్కల వరకూ కడియం నర్సరీ వృక్షశాస్త్ర ప్రపంచంలో ఒక మైలురాయన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదల సతీష్ చంద్రస్టాలిన్,తాడాల చక్రవర్తి,ఈలీ గోపాలం,కొత్తపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

తీరగ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తా

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం నియోజకవర్గంలోని తీరగ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా సరిపడా తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్న ప్రస్తుత తరుణంలో గెలిచిన వెంటనే తీరగ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాట్ల సబ్బరాజు(బుచ్చిబాబు) హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెనుమళ్ల, ఉప్పూడి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ఉమ్మడి కూటమి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధూర్‌తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో అనేక తీరగ్రామాల్లో చాలా సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, గడచిన అయిదేళ్ల కాలంలో తీరగ్రామాలు చాలా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న అయిదేళ్ల కాలంలో తీరగ్రామాలకు తాగునీటి సదుపాయాన్ని సమకూర్చగలిగానని, మరిన్ని శివారు ప్రాంతాల్లో చాలా వరకు అనేక సమస్యలున్నాయని, వాటిని తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు నడింపల్లి సుబ్బరాజు, గుత్తుల సాయి, బాలు యాదవ్, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, వెంట్రు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు బ్రహ్మరథం

విశాలాంధ్ర - అనపర్తి : మండల కేంద్రం రంగంపేట లో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మరో మండల కేంద్రం బిక్కవోలు లో ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇద్దరికీ ప్రజలు అడుగడుగునా పూలమాల,హారతులతో బ్రహ్మరథం పట్టారు.వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఓటర్లకు వివరించి ఫ్యాన్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా నులుకుర్తి

విశాలాంధ్ర - కాకినాడ : టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా నులుకుర్తి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఎలక్షన్ కో ఆర్డినేటర్లను నియమిస్తూ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నులుకుర్తి వెంకటేశ్వరరావును కాకినాడ రూరల్ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబి), కాకినాడ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తదితర జిల్లా, కాకినాడ రూరల్ నాయకులు కలిసి అభినందించారు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర బీసీ సెల్ చైర్మన్‌గా, పీసీసీ జనరల్ సెక్రెటరీగా, ఏఐసీసీ మెంబెర్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

డాక్టర్ పినిపే శ్రీకాంత్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం 13వ వార్డులో అమలాపురం నియో జకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పినిపే విశ్వరూప్ కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసానీ బుల్లి నానీ, ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పి గన్నవరం నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకుడు చెల్లుబోయినా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు గోవ్వల రాజేష్, నాగరపు వెంకటేశ్వరరావు, వాసర్ల సుబ్బారావు, షేక్ అబ్దుల్ ఖాదర్, కుడిపూడి భరత భూషణ్, కముజు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నాన్న స్ఫూర్తితో అభివృద్ధి చేస్తా -గంటి హరీష్

విశాలాంధ్ర - కాట్రేనికోన : కోనసీమ ప్రాంత అభివృద్ధికి కీ.శే. బాలయోగి చేసిన కృషి అనిర్వచనీయమని, ఆయన తనయునిగా ఆయన సంకల్పంతో కోనసీమ అభి వృద్ధికి తనవంతు పాటుపడ తానని అమలాపురం పార్లమెంటు ఉమ్మడి కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజుతో కలిసి ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానన్నారు. తీరగ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి ఇరువురం ఒకే తాటిపై నిలిచి అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు. గురువారం కాట్రేనికోన మండలంలో మండలంలో జరిగిన టిడిపి ఎన్నికల ప్రచారంలో హరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేనాని బహిరంగ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కరప : ఈనెల 27న కాకినాడ ఇంద్రపాలెంలో జరుగు వారాహి బహిరంగ సభను జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కరప మండలం కూరాడ గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని ఎన్డీఏ కూటమి సభ్యులతో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ కుమారుడు సందీప్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడితూ జగన్ వస్తే మన భూములు ఉండవని ప్రజల నెత్తిన శఠగోపం పెడతాడని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

45 మంది విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో బిఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో గ్రూపుకు 15 మంది చొప్పున మొదటగా చేరబోయే మొత్తం 45 మంది విద్యార్థులకు మొదటి సంవత్సరానికి సంబంధించిన పూర్తి ఫీజును తమ కమిటీ చెల్లిస్తుందని గురువారం ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. 2024-25 సంవత్సరాలకు సంబంధించిన కళాశాల ప్రచార పత్రాలను గురువారం ఆవిష్కరించారు. గుణ్ణం వీర్రాజు కళాశాల అభివృద్ధికి 50 వేల విరాళాన్ని అందించారు. ప్రచార పత్రాల ముద్రణ భారం వహించిన అడ్వకేట్ ఎస్కే షరీఫ్‌ను కళాశాల అభివృద్ధి కమిటీ వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గారపాటి త్రిమూర్తులు, ప్రిన్సిపల్ డాక్టర్ వి. నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

- ఆఖరి రోజు అత్యధికంగా 11 నామినేషన్లు

- మొత్తం 32 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - రాజానగరం : సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులు వేసే నామినేషన్ల పర్వానికి తెర పడింది. ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు ఎనిమిది రోజులు పాటు కొనసాగిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో అఖరి రోజు కావడంతో అత్యధికంగా 11 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్వో ఎ.చైత్ర వర్షిణి చెప్పారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొత్తపల్లి భాస్కరరామం రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయగా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గంధం రాజేశ్వరి, నాలం సూర్యలక్ష్మి నారాయణ రెండవ సెట్టు దాఖలు చేశారు.జనసేన పార్టీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ తరపున దొడ్డ వెంకటేశ్వర్లు రెండు సెట్లు,దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీ నుండి ముండ్రు వెంకట శ్రీనివాసు మూడు, నాలుగు సెట్లు దాఖలు చేశారు.కట్టా కృష్ణ భారతీయ చైతన్య పార్టీ తరపున రెండవ సెట్టు దాఖలు చేశారు.జై భారత్ నేషనల్ పార్టీ నుండి పొనగంటి అప్పల సత్యనారాయణ,ఇండియన్ ప్రజాబంధు పార్టీ తరపున మద్దా వెంకటరావు,బహుజన సమాజ పార్టీ నుండి నల్లమిల్లి రవికుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా బత్తుల వందన అంబిక,బత్తుల బాలబ్రహ్మం,బర్రె ఆనంద్ కుమార్ రెండవ సెట్టు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో తెలిపారు. తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా రాజానగరం నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలో మొత్తం 32 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు.